క్లుప్తంగా

చివ్వెంల వాసికి మెడల్


సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పోలీస్ మెడల్ అందుకుంటున్న గుంజ రమేష్

చివ్వెంల : మండల కేంద్రానికి చెందిన గుంజ రమేష్ హైదరాబాద్‌లో ఏఆర్ సీఐగా విధులు నిర్వహిస్తున్నారు. ఉత్తమ సేవలకు గానూ సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పోలీస్ మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా సహ ఉద్యోగులు, గ్రామస్తులు, మండల ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు.

బీఎన్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన

ఆత్మకూర్ (ఎస్) : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, ఎంసీపీఐయూ పొలిట్ బ్యూరో సభ్యుడు భీంరెడ్డి నరసింహారెడ్డి విగ్రహ నిర్మాణానికి సోమవారం గట్టికల్లులో శంకుస్థాపన చేశారు. విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వరికుప్పల వెంకన్న మాట్లాడారు. భీంరెడ్డి నరసింహారెడ్డి సాయుధ రైతాంగ పోరాటంలో వేల ఎకరాలను దొరలు, భూస్వాముల నుంచి స్వాధీనం చేసుకొని పేదలకు పంచిపెట్టారని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు షేక్ నజీర్, బచ్చు కోటయ్య, మోరపాక ఉగ్రయ్య, లింగంపల్లి ఓంకార్, మద్ది వెంకన్న, రమేష్, గుండు లింగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

తిరుగుబాటు తప్పదు

తుంగతుర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ విచారణ పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వేధిస్తే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మండల నాయకులు మట్టిపెల్లి శ్రీశైలం, తునికి సాయిలు, దొంగరి శ్రీనివాస్, మట్టిపెల్లి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

జీలుగ విత్తనాల పంపిణీ

తుంగతుర్తి : జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో గ్రామీణ రైతులకు రాయితీపై జీలుగ విత్తనాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ ఏడీఏ బాలకృష్ణ, ఏఈఓ సృజన, సొసైటీ వైస్ చైర్మన్ మోడం శ్రీలత, సీఈఓ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు యాదగిరి, మజీద్, భిక్షంరెడ్డి పాల్గొన్నారు.

మద్దిరాల : జీలుగతో భూసారం పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి అనిషా రూహి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని నాగార్జున సహకార సొసైటీ కేంద్రంలో పలువురు రైతులకు జీలుగ విత్తనాలను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈఓలు అనుషా, మనోహర్, అయూషా పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు..

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో 18 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తిరుమలగిరి మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30కేజీల జీలుగ విత్తనాల ఖరీదు రూ.4274 అయితే 50 శాతం సబ్సిడీ పోను రూ.2137 చెల్లించాలని కోరారు.


సాయి మందిర వార్షికోత్సవం


పూజలో పాల్గొన్న భక్తులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : పట్టణంలోని జమ్మిగడ్డలో గల శ్రీసాయిదత్త మందిరం 6వ వార్షికోత్సవాలను ఆలయ ప్రధాన అర్చకుడు వెంకటరమణ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. 108 కళశాలతో అభిషేకాలు, గణపతి పూజ, దేవతాహోమాలు, లక్ష్మీగణపతి హోమం, సుబ్రహ్మణ్య హోమం, ఏకాదశ రుద్ర హోమం, చండీ హోమం జరిపారు. వేడుకల్లో ఆలయ ట్రస్టు చైర్మన్ రవీంద్రబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నరసరాజు, సంధ్యారాణి, రామారావు, మాధవి, లత, ధనలక్ష్మి, ఉమ, జ్యోతి, గణేష్, సునీత, భాగ్యమ్మ, భక్తులు పాల్గొన్నారు.

గంగదేవమ్మ విగ్రహ ప్రతిష్ఠ

అర్వపల్లి : బొల్లంపల్లి గ్రామంలో పునర్నిర్మించిన గంగదేవమ్మ ఆలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ నెల 8, 9 తేదీలలో గంగదేవమ్మ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు, యాదవసంఘం నాయకులు తెలిపారు.


హోమం నిర్వహిస్తున్న పండితులు

ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను సోమవారం సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో అమరులైన వారికి ఘనంగా నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్


సూర్యాపేటటౌన్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ, పోలీస్ అధికారులు


కలెక్టరేట్ వద్ద నిర్వహించిన వేడుకల్లో నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులను అభినందిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి


సూర్యాపేట టౌన్ : జెడ్పీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న కలెక్టర్


నూతనకల్ : పొలంలో జెండా ఆవిష్కరణ..


చివ్వెంల : జిల్లా కోర్టు ప్రాంగణంలో వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఇన్‌చార్జ్ ప్రధాన న్యాయమూర్తి సంపూర్ణ ఆనంద్


సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఎగురవేస్తున్న నాయకులు


సూర్యాపేట : మార్కెట్ కార్యాలయంలో..


సూర్యాపేటటౌన్ : బీఆర్ఎస్ కార్యాలయంలో..


అర్వపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో..


చివ్వెంల : తహసీల్దార్ కార్యాలయంలో..


సూర్యాపేట అర్బన్ : మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు


నాగారం : కాంగ్రెస్ ఆధ్వర్యంలో..


తుంగతుర్తి : రైతు సేవా సహకార సంఘంలో..


తాళ్లగడ్డ (సూర్యాపేట) : సన్మానం పొందిన ఉద్యమకారులు


సూర్యాపేట : జిల్లా గ్రంథాలయంలో..


సూర్యాపేట : అమరవీరులకు నివాళులు..


తిరుమలగిరి : జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సామాజిక తెలంగాణ మహాసభ నాయకులు


సూర్యాపేట అర్బన్ : సీపీఐ ఆధ్వర్యంలో..


భానుపురి : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యాలయంలో..


భానుపురి : టీజేఎస్ కార్యాలయంలో..


తిరుమలగిరి : మార్కెట్ కార్యాలయంలో..


తుంగతుర్తి : తహసీల్దార్ కార్యాలయంలో..


ఆత్మకూర్(ఎస్) : తహసీల్దార్ కార్యాలయంలో..


అర్వపల్లి : పోలీస్‌స్టేషన్‌లో..


తుంగతుర్తి : జూనియర్ సివిల్ కోర్టులో జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి ఎండీ గౌస్ పాషా


పెన్‌పహాడ్ : తహసీల్దార్ కార్యాలయంలో..


మద్దిరాల : ఎంపీడీఓ కార్యాలయంలో..


పెన్‌పహాడ్ : మండల పరిషత్ కార్యాలయంలో..


నాగారం : తహసీల్దార్ కార్యాలయంలో..


నూతనకల్ : ఎంపీడీఓ కార్యాలయంలో..


తుంగతుర్తి : ఎంపీడీఓ కార్యాలయంలో..


అర్వపల్లి : ఎమ్మార్సీలో..

నేటి నుంచి భూభారతి రెవెన్యూ సదస్సులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండలంలో ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ హరిప్రసాద్ సోమవారం తెలిపారు. 3వ తేదీన జలాల్‌పురం, ఖోక్యానాయక్ తండా, రాఘవపురం, రాజానాయక్ తండా, 4వ తేదీన వెలిశాల, మర్రికుంట తండా, గుండెపురి, కేఆర్‌కే తండా, 5న చింతలకుంట తండా, సిద్దిసముద్రం, మొండిచింత తండా, 6న నందాపురం, ఈదులపర్రె తండా, తాటిపాముల, శ్రీరామ్ తండా, 9న తిరుమలగిరి, నెల్లిబండ తండా, మాలిపురం, 10న తిరుమలగిరి, మామిడాల, హేమ్లాతండా, ఖోక్యానాయక్ తండా, 11న అనంతారం, తొండ, 12న తొండ గ్రామాలలో సదస్సులు ఉంటాయని వెల్లడించారు.

అర్వపల్లి : మండల వ్యాప్తంగా మంగళవారం నుంచి ఈ నెల 12 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రతి గ్రామంలో నిర్వహించనున్నట్లు తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలిరోజు బొల్లంపల్లి, ఉయ్యాలవాడ, 4న వేల్పుచర్ల, కుంచమర్తి, 5న తిమ్మాపురం, పర్సాయపల్లి, 6న అడివెంల, కాసర్లపహాడ్, 9న కొమ్మాల, కేసారం, 10న కొమ్మాల ఆవాస గ్రామాలు, జాజిరెడ్డిగూడెం ఆవాసగ్రామాలు, 11న రామన్నగూడెం, కొత్తగూడెం, లోయపల్లి, నాణ్యతండా, 12న అర్వపల్లి, సీతారాంపురం గ్రామాల్లో సదస్సులు జరగనున్నాయని పేర్కొన్నారు.

చివ్వెంల : రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ప్రకాశ్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తేదీన ఐలాపురం, గుర్రంతండా తిరుమలగిరి, 4న తిమ్మాపురం, మోదిన్‌పురం, తుల్జారావుపేట, 5న బి.చందుపట్ల, మొగ్గయ్యగూడెం, బీమ్లాతండా, ఉండ్రుగొండ, 6న గాయంవారిగూడెం, ఎంజీనగర్ తండా, గుంజలూరు, 9న వట్టిఖమ్మంపహాడ్, పాశ్యానాయక్‌తండా, బద్యాతండా, జజయారంగుడితండా, పిల్లలజెగ్గతండా, గుంపుల, 10న వట్టిఖమ్మంపహాడ్, లక్ష్మీ నాయక్‌తండా, వాల్యతండా, జగనాతండా, పులింతండా, రోళ్లబండతండా, దురాజ్‌పల్లి, 11న కుడకుడ, వల్లభాపురం, 12న పాండ్యానాయక్‌తండా, చివ్వెంల, రాజుతండా, సూర్యానాయక్‌తండా, అక్కలదేవిగూడెం, మున్యానాయక్‌తండా, బీబీగూడెం గ్రామాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆత్మకూర్(ఎస్): నేటినుంచి మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ అమీన్‌సింగ్ తెలిపారు. 3న ఏనుబాముల, దాచారం, గొల్లగూడెం, 4న గట్టికల్లు, మిడతనపల్లి, 5న ఇస్తాళాపురం, మక్త కొత్తగూడెం, 6న ముక్కుడుదేవులపల్లి, బొప్పారం, 9న పాతర్లపహాడ్, శెట్టిగూడెం, 10న ఆత్మకూర్, నసీంపేట, 11న కందగట్ల, కోటపహాడ్, నారాయణప్పగూడెం, 12న నెమ్మికల్లు, తుమ్మలపెన్‌పహాడ్, 13న ఏపూరు గ్రామాలలో సదస్సులు ఉంటాయని తెలిపారు.

పెన్‌పహాడ్ : మండలంలోని గ్రామాల్లో నేటి నుంచి ఈ నెల 12 వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ లాలు తెలిపారు. మంగళవారం మాచారం, నాగులపహాడ్, 4న లింగాల, అనాజీపురం, రాజుపేట, 5న మహ్మదాపురం, పెన్‌పహాడ్, 6న ధర్మాపురం, దోసపహాడ్, 9న భక్తాళాపురం, సింగారెడ్డిపాలెం, 10న గాజులమల్కాపురం, పెన్‌పహాడ్, 11న చీదెళ్ల, అనంతారం, 12న దూపహాడ్, నాగులపాటి అన్నారం గ్రామాల్లో సదస్సులు ఉంటాయని తెలిపారు.

తుంగతుర్తి : ఈ నెల 3నుంచి 10వ తేదీ వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ దయానందం తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 3న కేశవపురం, గానుగబండ, 4న కరివి రాల, కొత్తగూడెం, మానాపురం, యేనెకుంట తండా, 5న రావులపల్లి, రావులపల్లి ఎక్స్‌రోడ్ తండా, సంగెం, గుడితండా, 6న వెలుగుపల్లి, సింగారం తండా, ఖాసితండా, బండరామారం, మచ్య తండా, సూర్య తండా, 9న వెంపటి, తూర్పు గూడెం, దేవునిగుట్ట తండా, రామన్నగూడెం తండా, గొట్టిపర్తి, బాపనిబాయి తండా, 10న తుంగతుర్తి, అన్నారం గ్రామాలలో సదస్సులు ఉంటాయని తెలిపారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ : భూ సమస్యల పరిష్కారం కోసం నేటి నుంచి గ్రామాల్లో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరావు కోరారు. మంగళవారం ఎర్రపహాడ్, యడవెల్లి, 4న చిల్పకుంట్ల, గుండ్లసింగారం, మేడిగూడ, 5న నూతనకల్, మాచనపల్లి, 6న తాళ్లసింగారం, వెంకెపల్లి, 9న మిర్యాల, దిర్శనపల్లి, 10న లింగంపల్లి, బిక్కుమళ్ల, 11న పెద్దనెమిల గ్రామాల్లో ఉంటాయని తెలిపారు.

విప్లవకారుడు లతీఫ్‌కు నివాళి

అర్వపల్లి : ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన తొలితరం విప్లవకారుడు లతీఫ్ అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ అన్నారు. కాసర్లపహాడ్ గ్రామ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు చిగుళ్ల లతీఫ్ సంతాపసభను సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అధ్యక్షతన జరిగిన సభలో న్యాయవాది లింగంపల్లి భద్రయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, అరుణోదయ రాష్ట్ర నాయకుడు సంజీవ్, కునుకుంట్ల సైదులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో రైతులకు ఉచితంగా విత్తనాలను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి గ్రామానికి నాణ్యమైన మూల విత్తనాల పంపిణీ పథకంలో భాగంగా రైతులకు వరి విత్తనాలు, పెసర విత్తనాలు అందజేశారు. అలాగే ప్యూరిఫైడ్ వాటర్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. సన్న ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందజేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, ఏడీఏ బాలకిషన్, తహసీల్దార్ హరిప్రసాద్, వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఏఈఓలు వెంకట్‌రెడ్డి, అవినాష్, శైలజ, మార్కెట్ డైరెక్టర్లు రాపాక సోమేష్, ఎండి.హఫీజ్, నర్సింహారెడ్డి, సామ అంజనేయులు, కందుకూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


రైతులకు విత్తనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

దేశం అన్ని రంగాల్లో దూసుకెళ్తుంది

- సంకినేని వెంకటేశ్వరరావు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : దేశం అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సూర్యాపేట మండల అధ్యక్షుడు అలుగుబెల్లి సైదిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మండల కమిటీని ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శులుగా జ్యోతుల యుగేందర్, మొండికత్తి శివాజీ, ఉపాధ్యక్షులుగా తండు అంజయ్యగౌడ్, మామిడి అనసూయ, పచ్చిపాల సైదులు, వాంకుడోత్ నాను నాయక్, కార్యదర్శులుగా మాదగోని శ్రీనివాస్, పోల వెంకటేశ్వర్లు, పల్స శ్రీనివాస్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, కోశాధికారిగా గుర్రం గణేష్‌రెడ్డిలను నియమించారు. అలాగే మండల యువ మోర్చా అధ్యక్షుడిగా మోదాల శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా సూదిరెడ్డి రామకృష్ణారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా ముద్దం రజిత రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా అనుముల శశిధర్, దళిత మోర్చా అధ్యక్షుడిగా మామిడి వెంకన్న, గిరిజన మోర్చా అధ్యక్షుడిగా లూనావత్ రవీందర్ నాయక్‌లను నియమించారు. అనంతరం జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన ఉప్పు శ్రీనివాస్‌ను సన్మానించారు.


నూతన కార్యవర్గ సభ్యులతో సంకినేని